# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 345 పేజీలు - 6 సోమవారం 04 నవంబర్ 2024


## ములుగు మండలం మల్లంపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం



**తొలి అక్షరం/ములుగు, నవంబర్ 03:** కన్నాయిగూడెం కి చెందిన నలుగురు వ్యక్తులు సత్యనారాయణ (55)రాజేశ్వరావు (51) నాగభూషణం (46)సుధాకర్ రెడ్డి (54)కార్ లో హనంకొండ కి వెళుతుండగా అదుపు తప్పి మల్లంపల్లి లో గుడికి ఢీ కొన్నారు అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది, విషయం తెలుసుకున్న 108 సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని వారికీ మెరుగైన వైద్యం అందిస్తూ వరంగల్ లో ఉన్న గౌరడియన్ ఆసుపత్రి కి తరలించామని 108సిబ్బంది పైలట్ రమేష్ ఈ ఎం టి నాగరాజు తెలిపారు.



## 6న యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/యాదగిరిగుట్ట:నవంబర్ 3 :** ఈ నెల 6న యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు సమాచారం. సీఎం 6వ తేదీన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిసింది.ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని అధికారులను ఆదేశించారు.

### వయనాడ్ ప్రజలకు పోరాడే

# ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

**తొలి అక్షరం/వయనాడ్,నవంబర్ 3:** వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసలు కురిపించారు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ. ఇదే సమయంలో బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.మోదీ ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం కాకుండా వ్యాపారవేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందంటూ కామెంట్స్ చేశారు.వయనాడ్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయనాడ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ.. 'వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ. వయనాడ్ ప్రజలు అణచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వయనాడ్. పజాస్సి రాజా, తలక్కల్ చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బలమైన చరిత్ర మీకు ఉంది. మీరు ఎల్లప్పుడూ సరైన దాని కోసం పోరాడారు. అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ప్రియాంక



సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక.. తన వ్యాపార మిత్రుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. దేశంలో నిరుద్యోగుల గురించి మోదీ సర్కార్ ఏనాడు ఆలోచించదు. మెరుగైన ఆరోగ్యం, విద్య కోసం కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బీజేపీకి ఉండదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. అలాగే, రాహుల్ గాంధీని విమర్శించడమే బీజేపీ పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు. కానీ, వయనాడ్ ప్రజలకు రాహుల్‌కు ఎప్పుడూ అండగానే ఉన్నారని ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వయనాడ్‌లో నవంబర్ 13వ తేదీన పార్లమెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ బరిలో ఉండగా.. బీజేపీ తరఫున నవ్య హరిదాస్ పోటీలో ఉన్నారు. ఇక, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

### టీబీ నివారణ విషయంలో అద్భుతమైన

## పురోగతి సాధించాం : ప్రధాని మోడీ



**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు.అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'ఉమ్మడి స్ఫూర్తి'తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోడీ స్పందించారు.టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోడీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్లో రెట్టింపు ఫలితం ఉందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు. ఇక మల్టీ-డ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ చికిత్స కోసం కొత్తగా 'బీపీఏఎల్ఎం డ్రగ్ కోర్స్' ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. క్షయవ్యాధిపై జరుగుతున్న పోరాటంలో నిబద్ధతతో కీలక పాత్ర పోషిస్తున్న ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోగ్య కార్యకర్తల అవిశ్రాంత ప్రయత్నాలను తాను గుర్తిస్తున్నట్టు నడ్డా చెప్పారు.

## ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం:కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అంచనాలను పెంచారని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వాళ్లు.. కాళేశ్వరం మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టినవాళ్లు..పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపారంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగం పట్టించినవాళ్లు.. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు.సుద్దపూస ముచ్చట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్‌లో త్వరగా టెండర్లు పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్‌లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఎకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరంపై కమిషన్‌లు వేసి విచారణ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ ట్వీట్ చేశారు.

# నవంబర్ 6 నుంచి సమగ్ర కుటుంబ సర్వే




**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించనున్నది. దీనికోసం 150 కుటుంబాలకు ఓ ఎన్యూమరేటర్ ఉంటాడు. ప్రస్తుతం ఇండ్లకు నంబర్లు వేసే పనిలో అధికారులు, సిబ్బంది బిజీగా ఉన్నారు. సమగ్ర సర్వే ద్వారా రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ ముఖచిత్రం స్పష్టం కానున్నది. కులం విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. కుటుంబ సర్వేలో కులంతో పాటు ఆదాయం, ఆస్తులు వంటి వ్యక్తిగత వివరాలు కూడా చెప్పాల్సి ఉంటుంది. 75 ప్రశ్నలతో ఫార్మాట్ రూపొందించారు. ఇంతేకాక ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారనే ప్రశ్నలకు కూడా జవాబివ్వాల్సి ఉంటుంది. ప్రతి వ్యక్తి జాతకం చిట్టా ఈ సమగ్ర సర్వేతో ప్రభుత్వానికి అర్థమైపోతుంది.

## గుజరాత్ గులాములు మీరు: మంత్రి పొన్నం



**తొలి అక్షరం/ హైదరాబాద్,నవంబర్ 3:** కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన విమర్శలను బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్విట్టర్ వేదికగా తిప్పికొట్టారు. ఢిల్లీ చెప్పులు మోసే గుజరాత్ గులాములు..హామీలు ఎగ్గొట్టటంలో, అప్పులు తేవడంలో మీరు ప్రపంచ రికార్డు సాధించారని బిజెపి పాలనపై పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు.

వివరాలు 2లో

## వెర్రి వేషాలపై ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్ సీరియస్.. పోస్ట్ వైరల్

**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** దీపావళి సందర్భంగా.. హైటెక్‌సిటీ ప్రాంతంలో కొందరు యువకులు ఇష్టారీతిన బాణసంచా కాలుస్తూ బైక్‌లపై విన్యాసాలు చేశారు. దానికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి.దీనిపై ఐపీఎస్ అధికారి, టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట ఇదేం వికృతానందమని ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. "దీపావళి పండగ పూట ఇదేం వికృతానందం.. ఎటు వెళ్తోందీ సమాజం. ఉల్లాసం, ఉత్సాహాలతో పాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్న పర్వదినం దీపావళి. పండగ నాడు ఇలాంటి వెర్రి వేషాలు వేస్తూ.. అపహాస్యం చేసేలా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం!?" అని సజ్జనార్ ప్రశ్నించారు.ఆయన పోస్ట్‌పై పలువురు నెటిజన్లు స్పందించారు. కొంతమంది యువకులు



తాత్కాలిక ఆనందం కోసం తమ జీవితాలను రిస్క్‌లో పెట్టుకుంటున్నారన్నారు. ఈ చేష్టలతో మిగతా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుడ్ న్యూస్ ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్ట్




● అధికారులతో కూడిన ఇందిరమ్మ కమిటీల లిస్టే ఫైనల్ ● రాజకీయ జోక్యం లేకుండా పేదలకే ఫస్ట్ ప్రియారిటీ ● నాలుగు విడతల్లో రూ.5 లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తం ● సీఎంగా మరో నాలుగేండ్లు రేవంత్ రెడ్డి ఉంటరు ● ఆ తరువాత ఐదేండ్లు ఎవరనేది ఏఐసీసీ నిర్ణయిస్తది

# గుజరాత్ గులాములు మీరు:మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు ప్రతి నెల పింఛన్, పేదలకు ఉచితవిద్యుత్, సామాన్యుల ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు, రెండు కోట్ల ఉద్యోగాలు, విభజన హామీలు ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఎగ్గొట్టిన హామీలు చిన్నో పిల్లాడిని అడిగినా చెప్తారని ఎద్దేవా చేశారు. ఇక అప్పుల విషయానికొస్తే.. మీరు తెచ్చిన 150 లక్షల కోట్ల అప్పులు దేశానికి గుదిబండగా మారాయని, ఏటా మీ అప్పులకు వడ్డీలు కట్టేందుకే 11 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని విమర్శించారు. పదేండ్ల మీ పాలనలో విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు తప్ప దేశానికి మీరు చేసింది శూన్యమని, కాని కోతలు, వాతలతో సామాన్యుల నడ్డి విరచడంలో మీరు నిష్ణాతులని పొన్నం మండిపడ్డారు. ఆడబిడ్డల ప్రసూతి ప్రయోజనాల్లో కోత, విద్యార్థుల స్కాలర్షిప్ లలో కోత, వయోవృద్ధుల రైలు ప్రయాణ రాయితీలకు కోత, రేషన్ కార్డుల్లో కోత, ఎరువుల సబ్సిడీలో కోత, గ్యాస్ సబ్సిడీలో కోత, ఉపాధి హామీ నిధుల్లో కోత, ఫసల్ బీమా లో కోత, సెస్ ల పేరుతో సామాన్యుల జేబులకు చిల్లులు, పెట్రోల్ డీజిల్ ధరల వాతలు మీ పాలన వైఫల్యానికి నిదర్శ నాలని ఏకరవు పెట్టారు. అటువంటి మీరు 10 నెలల ప్రజా ప్రభుత్వంపై మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని, చేతనైతే తెలంగాణ హక్కులను కాపాడండని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించండని హితవు పలికారు. అంతేకాని అవాకులు చవాకులు పేలితే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు గాక క్షమించదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# రైతులకు సంచులిచ్చే తెలివి లేదా?.. కాంగ్రెస్‌పై హరీష్ రావు ఫైర్



**తొలి అక్షరం/సిద్దిపేట:నవంబర్ 3 :** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రైతులను నట్టేట ముంచారు. రాష్ట్రంలో రైతుల వడ్లు కొనే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, రైతులకు బోనస్ ఇవ్వరు.. రైతుబంధు ఇవ్వరు అని ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస? నేతలకు పని తక్కువ.. కోతలు ఎక్కువ. రైతులకు సంచులు పంపే తెలివి లేదా?. హైదరాబాద్‌లో కూర్చోవడం కాదు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. సీఎం రేవంత్ ఒక్కసారైనా ధాన్యం కొనుగోళ్లపై రివ్యూ చేశారా?. రైతులను నట్టేట ముంచిన వ్యక్తి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు లేదు.. వడ్లకు బోనస్ లేదు. తెలంగాణలో వడ్లు కొనే దిక్కు లేదు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవాలి. 30 శాతం వడ్లు దళారులు కొన్నారు. ఎలక్షన్ కన్నా ముందు రైతు ఓట్లు అన్ని నాకే కావాలన్నారు. నెల రోజులైనా సంచులు ఇవ్వలేదు. చాలా జిల్లాలో రైతులు ధర్నాలు చేస్తున్నారు.రుణ మాఫీకి 31 రకాల కోతలు పెట్టిన వ్యక్తి రేవంత్. లక్షా 50వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారు కానీ.. రైతులకు బోనస్ ఇవ్వరు. అకాల వర్షాల కారణంగా చాలా చోట్ల వడ్లు తడిసిపోయాయి. తడిచిన వడ్లు మీరు కొనరు. కలెకర్లు అక్కడికి రారు.. మీ మంత్రులు అటువైపు కూడా చూడరు. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే రివ్యూ చేయాలి. రైస్ మిల్లరతో చర్చలు చేయాలి. రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# మంత్రి కొండా సురేఖకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ లేఖ




**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** దేవాలయ కమిటీల్లో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లను నియమించాలని మంత్రి కొండా సురేఖకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లేఖ రాశారు.ట్రస్ట్ బోర్డ్‌లలోనూ అవకాశం ఇవ్వాలని కోరారు. దీని వలన ప్రభుత్వం చేపట్టిన ఆలయ కార్యక్రమాలు, అభివృద్ధి వంటివన్నీ ప్రజలకు సులువుగా చేరతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టెంపుళ్లలో ఈ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతాయని వివరించారు. వెంటనే పరిశీలించి సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ల నియామకానికి చొరవ చూపాలని ఆయన లేఖలో కోరారు.

# గుడ్ న్యూస్ ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్ట్

- అధికారులతో కూడిన ఇందిరమ్మ కమిటీల లిస్టే ఫైనల్
- రాజకీయ జోక్యం లేకుండా పేదలకే ఫస్ట్ ప్రియారిటీ
- నాలుగు విడతల్లో రూ.5 లక్షలు బ్యాంకు ఖాతాల్లో వేస్తం
- సీఎంగా మరో నాలుగేండ్లు రేవంత్ రెడ్డి ఉంటరు
- ఆ తరువాత ఐదేండ్లు ఎవరనేది ఏఐసీసీ నిర్ణయిస్తది




**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** ఈ నెల 20వ తేదీ వరకు మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను రెడీ చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 6వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మొదలుపెడతామని చెప్పారు. అధికారులతో కూడిన ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాను ఫైనల్ చేస్తాయన్నారు. ఇంటి నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా.?తల తాకట్టు పెట్టి అయినా ఇందిరమ్మ ఇండ్లకు ఫండ్స్ మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డు తప్పనిసరి కాదని?త్వరలో రానున్న స్మార్ట్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఇంకో 4 సంవత్సరాలు సీఎంగా రేవంత్ రెడ్డినే ఉంటారని మంత్రి స్పష్టం చేశారు.సెక్రటేరియెట్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో చిట్చాట్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికను వివరించారు. గత ప్రభుత్వం మూసివేసిన హౌసింగ్ శాఖను పునరుద్ధరించినట్టు మంత్రి తెలిపారు. మొదటి విడతలో ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు ప్రాధాన్యం ఇస్తామని, ఆ తరువాత స్థలాలు లేని పేదల కోసం ప్రభుత్వ స్థలాలను కేటాయించడం, అవసరమైతే ప్రభుత్వమే కొన్నిచోట్ల స్థలాలను కొనుగోలు చేసి వారి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కూడా అందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇండ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు.**నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్లు...** ఇండ్ల నిర్మాణంపై కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందుతుందనే సంకేతాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 3 కోట్ల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్రంలో రాబోయే నాలుగేండ్లలో తాము 20 లక్షల ఇండ్ల నిర్మాణం టార్గెట్గా పెట్టుకున్నట్టు మంత్రి చెప్పారు. కేంద్రం నుంచి ఎక్కువ నిధులు ఆశిస్తున్నామని, లేకపోతే తామే ఇండ్లు కట్టిస్తామన్నారు. తొలి విడతలో సుమారు రూ.28 వేల కోట్ల వరకు ఖర్చు అవుతాయన్నారు. ఈ బడ్జెట్లో సుమారు 7,740 కోట్లు ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను తీసుకొని మిగిలిన మొత్తాన్ని రాష్ట్రం భరిస్తుందన్నారు. అవసరాల మేర లోన్లు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన దాదాపు 600ు800 గృహజ్యోతి ఇండ్ల నిర్మాణానికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రారంభంలో (ఫౌండేషన్) రూ.లక్ష బేస్మెంట్, ఫిల్లర్స్ లెవల్లో రూ.1.25 లక్షలు, స్లాబ్ లెవల్లో రూ.1.75 లక్షలు, ఇతర నిర్మాణాలు పూర్తవుతుంటే రూ.లక్ష ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఖాతాలోనే నేరుగా నిధులు జమ చేస్తామని మంత్రి తెలిపారు.**ప్రతిపక్షం అన్నాక ఏదో ఒకటి మాట్లాడాలిగా?...** ప్రతిపక్షం అన్నాక ఏదో ఒకటి మాట్లాడాలి.లేపోతే అది ప్రతిపక్షం ఎలా అవుతుంది? అంటూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి సెటైరికల్‌గా కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా నాలుగేండ్ల ఒక నెల పీరియడ్ ఉందని, అప్పటి వరకు సీఎంగా రేవంత్ రెడ్డినే కొనసాగుతారన్నారు. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వచ్చాక సీఎం ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పారు.నేను పేల్చిన బాంబు ఇంకా తుస్సు కాలేదు. కొన్ని రోజుల్లోనే ఆ బాంబు ఏంటో మీరే చూస్తారు.అని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కేంద్రం నుంచి నిధులు వస్తే ప్రారంభానికి కేంద్ర మంత్రులను పిలుస్తామన్నారు. రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులతో పాటు, కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిని కూడా ఆహ్వానిస్తామని డెవలప్మెంట్ విషయంలో రాజకీయాలు చూడమని మంత్రి తెలిపారు. పేద ప్రజలకు అన్యాయం జరగొద్దని కేంద్రం ఎన్ని కండిషన్‌లు పెట్టినా ఒప్పుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేంద్రం లోగో పెట్టుకోవడానికి కూడా ఒప్పుకున్నామన్నారు. డిసెంబర్ నెలాఖరు లేదా జనవరి మొదటి వారంలోగా సర్పంచ్ ఎన్నికలు పూర్తవుతాయని అన్నీ అనుకున్నట్టు జరిగితే సంక్రాంతి వరకు కొత్త సర్పంచ్లు కొలువుదీరుతారని తెలిపారు. ఈ నెలలో జరిగే గ్రామ సభల్లో సర్పంచ్‌లు ఉండరని ఆ తరువాత జరిగే సభల్లో ఉంటారని మంత్రి వెల్లడించారు.**ప్రత్యేక యాప్తో అన్ని వివరాలు చెక్ చేస్తం...** లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్తో అన్ని వివరాలు చెక్ చేస్తామని మంత్రి తెలిపారు. ఆధార్‌తో సహా అన్ని డిటేయిల్స్ యాప్లో పొందుపరుస్తామన్నారు. ఇండ్ల నిర్మాణంపై 4 రాష్ట్రాలలో స్టడీ చేసినట్టు చెప్పారు. ఇంటి నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవని,లబ్ధిదారుల ఇష్టం మేరకు ఇండ్లు నిర్మించుకోవచ్చన్నారు. అయితే కనీసం 400 చదరపు అడుగులు (స్క్వేర్ ఫీట్స్) తగ్గకుండా నిర్మించుకోవాలని సూచించారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్టు తెలిపారు. వాటి నిర్మాణానికి ఇసుకను ఫ్రీగా ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. స్టీల్, సిమెంట్ సైతం తక్కువ మొత్తానికి అందించేందుకు ఆయా కంపెనీలతో మాట్లాడుతామన్నారు. ప్రతి మండలంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు ఏఈలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. 16 శాఖలకు చెందిన వారిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఒకే గొడుగు కింద ఇంజినీర్ల పర్యవేక్షణలో ఇండ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నందనవనం,మంకాల్ ఇండ్ల సమస్యకు త్వరలో పరిష్కారం చూపిస్తమని మంత్రి పేర్కొన్నారు.

# ఒకే దేశం - ఒకే ఎన్నిక ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంది : విజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్:నవంబర్ 3 :** దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జమిలి' ప్రతిపాదనను ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ వ్యతిరేకించారు.ఒకే దేశం - ఒకే ఎన్నికను అమలు చేసే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన పార్టీ జిల్లా ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులతో ఆదివారం తొలిసారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీకేని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ప్రజలకు చేరువయ్యే అంశాలపై ప్రధానంగా చర్చించి 26 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా డీఎంకే, బీజేపీ పాలనపై మండిపడిన విజయ్..తమిళనాడులో శాంతిభద్రతల అంశంపై విమర్శలు గుప్పించారు. తమిళనాడులో కులగణన చేపట్టాలని కోరిన ఆయన.. పరందూర్ విమానాశ్రయం ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్దేశిత గడువు నిర్దేశించుకొని క్రమంగా మద్యం దుకాణాలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీరుపైనా విమర్శలు చేశారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ రివ్యూలో ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు- 2024ను ఫెడరలిజంపై దాడిగా పేర్కొన్నారు. ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ను రద్దు చేయాలన్న డిమాండ్కు మద్దతుగా నిలిచిన విజయ్.. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాలోకి మార్చాలని కోరారు. తమిళనాడు ప్రజల సామరస్యత, ఐక్యత కోసం పనిచేసే తమ పార్టీ సిద్ధాంతం లౌకిక వాదం, సామాజిక న్యాయమేనన్నారు.

# కంటి వైద్య శిబిరాన్ని పేద ప్రజలు వినియోగించుకోవాలి: మంత్రి జూపల్లి



## - అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతను అభినందించిన మంత్రి జూపలి

**తొలి అక్షరం/అచ్చంపేట:నవంబర్ 3 :** అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే పేరుగాంచిన మద్రాస్ కు చెందిన శంకర నేత్రలయం వారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఉన్న ఊరును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డిని మంత్రి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, పేద ప్రజల కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. మనిషి శరీరంలో ప్రధాన అవయం కన్ను. కళ్ళు లేకపోతే ఈ ప్రపంచమంతా చీకటి మయంగా ఉంటుంది. కన్ను ద్వారానే పరిజ్ఞానం జ్ఞానం వస్తుంది. చాలామంది పేదలు కంటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ వెళ్లి ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్తోమత ఉండదు. అలాంటి వారి కోసమే ప్రత్యేకంగా అధునాతనమైన సౌక ర్యాలతో కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వేయించుకోవాలని సూచించారు. మద్దిమడుగు సమీపంలో కృష్ణానదిపైన తీగల వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని నల్లమల్ల ప్రాంత ప్రజల తరపున జలంధర్ రెడ్డి మంత్రికి, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతితో ముఖ్యమంత్రి సహకారంతో ఖచ్చితంగా తీగల వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, ఉమామహేశ్వరం చైర్మన్ మాధవరెడ్డి ఉన్నారు.

# ఛత్తీస్‌ఘడ్, సుక్మా జిల్లాలో బద్రతా బలగాల పై మావోయిస్టుల మెరుపు దాడి..

**తొలి అక్షరం/భద్రాచలం,నవంబర్ 3 :** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని సుప్మా జిల్లాలో ని జాగరగుండ వారపు సంతలో విధులు నిర్వహిస్తున్న సైనికులపై మావోయిస్టులు మరణాయుధాలతో విరుచుకుపడ్డారు.గాయపడిన సైనికులు కరటం దేవా, సోధి కన్నగా పోలీసులు ధ్రువీకరించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు జవాన్లను ప్రథమ చికిత్స కోసం జాగురుగుండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. సుక్మా జిల్లా జాగురుగుండ పొలిస్టేషన్ పరిధిలోని వారపు సంతలో ఘటన చోటు చేసుకున్నట్లు ధ్రువీకరించిన పోలీసులు .. దాడి అనంతరం తప్పించుకున్న మావోయిస్టులకోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.



# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మురళి నాయక్..



**తొలి అక్షరం/నెల్లికుదుర్, నవంబర్2:** నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు సుభాను కూతురి కేశ ఖండన కార్యక్రమానికి మహబూబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆశీర్వాధించారు. ఈసందర్భంగా చిన్నారులను ఆశీర్వదింస్తు మంచి భవిష్యత్తు తో చిన్నారులు ఉన్నత చదువులు చదివాలని ఆకాంక్షించాలని కోరారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్,మాజీ వైస్ ఎం పి పి జెల్ల వెంకటేశ్,తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ తూళ్ళ నరేందర్ భాస్కర్ నాయక్,నాయకులు దాసరి ప్రకాష్, మదారీ ప్రశాంత్,పెరుమాండ్ల మురళి, గంకిడి ఎల్లారెడ్డి,నెల్లికుదుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోతు నెహ్రూ నాయక్





**తొలి అక్షరం/కురవి,నవంబర్ 3:** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం హటీయ తండా స్వగ్రామం తన వ్యవసాయ క్షేత్రంలో మిరప తోటను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్



**తొలి అక్షరం/నరసింహులపేట, నవంబర్ 3:** రైతులు తాము పండించిన పత్తి పంటలను దళారుల చేతిలో అమ్ముకొని మోసపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని గిట్టుబాటు ధరను పొందాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం దంతాలపల్లి మండలకేంద్ర శివారు పడమటి గూడెం స్టేజి వద్ద శ్రీ బాలాజీ కాటన్ మిల్లులో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి మిల్లులో నిబంధనలకు లోబడి పత్తిని అమ్ముకొని క్వింటాకు రు.7521 గిట్టుబాటు ధరను పొందాలన్నారు. సీసీఐ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం బీరిశెట్టిగూడెం,పంతులు తండాలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మొగలగాని సోమయ్య,ధరావత్ రాజు కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్,నాయకులు లింగారెడ్డి,కొమ్మినేని రవీందర్,కొమ్మినేని సతీష్,గురూపాల్ రెడ్డి, నెమ్మది యాకయ్య,తండా చిన్న రాములు,కొత్త కొమురెల్లి,పడిదం లింగన్న,జానీ పాషా,మహిళా నాయకురాలు గిర్వాణి,సంపేట సురేష్,మహేందర్రెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్లు,వంశీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చదువులమ్మ ఒడిలో సరదాగా గడిపిన సహాధ్యాయులు...

- పాతికేళ్ళ తర్వాత తమ పాఠశాలలో 1998-1999 పదవ తరగతి
- ఎదిగి వచ్చిన తన బిడ్డలను చూసి మురిసిపోయిన కురవి పెద్దబడి..






**తొలి అక్షరం/కురవి, నవంబర్ 3:** ఇరవై ఐదు సంవత్సరాల క్రితం కురవి బడిలో పదవతరగతి చదువుకున్నారు.. పై చదువులకోసం పాఠశాలకు టా..టా చెప్పి బ్రతుకుబాట పట్టారు. ఎవరి దారిలో వారు.. ఎవరికి నచ్చిన తీరులో వారు జీవనపోరాటంలో అలుపెరుగని సైనికుల్లా మారిపోయారు. పదవతరగతి ముగిసిన రజతోత్సవ సమయాన మళ్ళీ వారంతా తమకు అక్షరాలు నేర్పి, బతుకుబాట చూపిన చదువులమ్మ ఒడిలో, తమ కురవి పెద్దబడిలో కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలు, ప్రస్తుత యోగక్షేమాలు, కుటుంబ వివరాలు, ఆర్ధిక స్థితిగతులు, జీవితంలో ఎదురైన పరిస్థితులు, తగిలిన ఎదురుదెబ్బలు, ఎదిగిన విజయగాథలు, ఇలా..ఇలా.. ఎన్నెన్నో మళ్ళీ పదిహేను సంవత్సరాల పసివాళ్ళు గా మారిపోయి మాట్లాడుకున్నారు. నాడు పాఠాలు చెప్పిన గురువులు మందుల శ్రీరాములు, ఓ వెంకటయ్య, బుక్క నాగరాజు, జానకిరాములు, వీరయ్య మాస్టర్ లను సన్మానించుకున్నారు. కురవి జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో 1998-99 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం సందడిగా, సంబురంగా., మరో పదికాలాలపాటు మనుసులో నిలిచిపోయేలా ఈరోజు జరిగింది. ఇదే పాఠశాల పూర్వ విద్యార్థులైన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, మండలఅధ్యక్షులు గుంటి సురేష్ లు ఈ.. కార్యక్రమానికి హాజరై.., 25సంవత్సరాల తర్వాత ఆత్మీయసమ్మేళనం జరుపుకుంటున్న నాటి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సహాయం చేయగల స్థాయిలో మీరుంటే... మన ఎదుగుదలకు బాటలు వేసిన ఈ..బడికి, బడిలో మనతోపాటు చదువుకొని కాలం కలిసిరాక కష్టాల్లో ఉన్న స్నేహితులకు ఎప్పుడైన, ఏదైనా సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విద్యార్థులను కోరారు. భవిష్యత్తులో మీరు మరింత ఉన్నతస్థితికి చేరుకోవాలని ఆశీస్సులు అందజేశారు.

## 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోండి

- కాంగ్రెస్ యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 3:** పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ మండలాలలో 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని నియోజకవర్గ యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 వరకు ఓటు హక్కుకు అవకాశం ఉందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని భావిభారత నిర్మాణం కోసం పాటుపడాలని తమ ఓటుతో దేశాన్ని రాష్ట్రాన్ని తమ ప్రాంతాలను అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి నాయకులను ఎన్నుకోవాలని కోరారు. యువతి యువకులు ప్రతి ఒక్కరూ విద్యతో పాటు సామాజిక రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని యువకులకు పాలక ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ అసెంబ్లీ పరిధిలో మండలాలలో గ్రామ బూతు లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని యువతీ యువకులకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ సత్తాచాటాలి..!!

- సిపిఐ పట్టణ కౌన్సిలర్ సమావేశంలో జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి పిలుపు

**తొలిఅక్షరం/మహబూబాబాద్,నెల్లికుదురు నవంబర్ 2:** స్థానిక ఎన్నికల్లో సిపిఐ సత్తాచటాలని జిల్లా కార్యదర్శి పి .విజయ సారధి పిలుపు నిచ్చారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం వేషపల్లి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి విజయసారధి మాట్లాడుతూ. రానున్న గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ ,మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ కి ఆదరించి అండగా ఉండాలని కోరారు. నిత్యం పేద ప్రజలకు అండగా నిలబడిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ఒక్క పార్టీలో గెలిచి ఒక పార్టీలోకి వెళ్లే బూర్జువా పార్టీల అభ్యర్థులను ఓడించాలని అనునిత్యం ప్రజల కోసం తపించి ప్రజా సమస్యల కోసం ఉద్యమించే సిపిఐ నీ ఆదరించాలని కోరారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో గ్రామపంచాయతీ ఎంపీటీసీ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు, ముఖ్యంగా మానుకోట మున్సిపాలిటీ సమస్యలపై అనునిత్యం ప్రజల కోసం ఉద్యమించే భారత కమ్యూనిస్టు పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఆదరించి అవకాశం కల్పించాలని కోరారు. పార్టీ సభ్యత నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు, 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు ఈసందర్భంగాశతాబ్దిఉత్సవాలను మహబూబాబాద్ లో వాడవాడనా గల్లి గల్లిన ఘనంగా నిర్వహించాలని కోరారు.. ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ళ సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్,, కీదాసు రమేష్, పుచ్చకాయల చిరంజీవి, జలగం ప్రవీణ్ నాయకులు పాల్గొన్నారు.




# అమరుడు శ్రీపాద శ్రీహరి ఆశయాలు కొనసాగిస్తాం: న్యూడెమోక్రసీ

- రాజారం గ్రామంలో శ్రీహరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన న్యూడెమోక్రసీ నాయకులు




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 3:** పేద ప్రజల కోసం అసువులు బాసిన అమరుల త్యాగం వృధా కాదని ఈరోజు తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో అమరుడు శ్రీపాద శ్రీహరి విగ్రహం దగ్గర ఆయన 48వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్ర ప్రసాద్ అన్నారు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు రాజారం గ్రామములో అమరుడు శ్రీపాద శ్రీహరి,పోట్ల రామనరసయ్య గార్లను నాటి ఎమర్జెన్సీ ఇందిరమ్మ ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ పేరుతో వరంగల్ జిల్లా పాకాల చెరువు చిలకలగుట్ట అడవిలో హతమార్చిందని వారు భూమికోసం భుక్తి కోసం ఈ పేద ప్రజల విముక్తి కోసం తమ ప్రాణాలను బలిదానం చేశారని , వ్యవస్థ మార్పు కోసం సమ సమాజ స్థాపన కోసం శాస్త్రీయ విద్య సాధన కోసం పనిచేసినటువంటి వ్యక్తి శ్రీపాద శ్రీహరి అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం నేటి యువకులు పోరాడాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు ప్రశ్నించే వారిని నిర్బంధించి తమ ప్రజాస్వామిక హక్కులను అణచివేస్తుందని అన్నారు. పాసిస్టు విధానాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. భారతదేశం భిన్న కులాలకు భిన్న మతాలకు భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని అలాంటి భారతదేశాన్ని కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి భారతదేశ పౌరుల ఐక్యతను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన నాయకులను ఎంతోమందిని బూటకపు ఎన్కౌంటర్లో కాల్చి చంపిందని అన్నారు. వారి త్యాగం వృధా కాదని వారు అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి,పేర్ల మాల్సూర్, భిక్షం, రామకృష్ణ,గురవయ్య,లింగయ్య,వంగూరిరవి,భగత్ సింగ్,బిల్లా, సురేష్,మహేష్,వెంకన్న పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 3:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పడమటి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ హుస్సేన్ నాయక్ గారు ఇటీవల కన్నుమూశారు వారి కుటుంబన్నీ పరామర్శించారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన లాలమ్మా గారు ఇటీవల కాలంలో కన్నుమూశారు వారి కుటుంబన్నీ పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ గారు రంగిశెట్టి కోటేశ్వరరావు ఉపేందర్ జలగం సంపత్ రావు . షేక్.కరీం . షేక్.నజీర్ తదితరులు ఉన్నారు

## సిఐ రమణమూర్తిని కలిసిన తొలి అక్షరం చైర్మన్, ఎడిటర్ పస్తం సైదులు



**తొలి అక్షరం/నర్సంపేట, నవంబర్3:** నియోజకవర్గంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి లో సీఐ రమణ మూర్తి ని తొలి అక్షరం దినపత్రిక చైర్మన్,ఎడిటర్ పస్తం సైదులు సాయికృష్ణలు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సిఐ రమణ మూర్తినిఎడిటర్, చైర్మన్ పస్తం సైదులు,డెస్క్ ఇంచార్జ్ ప్రస్తుతం సాయి కృష్ణ,నర్సంపేట తొలి అక్షరం ఆర్సి ఇంచార్జ్ మాదారపు శ్రీనివాస్,తొలి అక్షరం నెక్కొండ మండల రిపోర్టర్ సుధాకర్,తొలి అక్షరం.పర్వతగిరి రిపోర్టర్ రఘు, స్టూడియో ఫోర్ రిపోర్టర్ చంద్రశేఖర్,ప్రెస్ న్యూస్ సీఈవో సుమన్ ల ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సిఐ రమణ మూర్తి మాట్లాడుతూ..పాత్రికేయుల వృత్తి అంటే సాధారణమైన విషయం కాదని ఇది ఎంతో బాధ్యతా, క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన,ప్రజలకు నిజాలను చేరవేసే సమాజ సేవకుడని, అన్యాయపైన ప్రశ్నించే తత్వాన్ని కలిగిన రిపోర్టర్అని తెలియజేశారు అలాంటి రిపోర్టర్ లందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు.

# మృతురాలి కుటుంబసభ్యులకు కంభంపాటి పుల్లారావు పరామర్శ



**తొలిఅక్షరం/నర్సంపేట, అక్టోబర్3:** నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఇంగోలి నాగేశ్వర్ రావుతల్లి ఇంగోలి రాధ ఇటీవల అనాఆరోగ్యంతో మృతి చెందింది ఈ సందర్భంగా మృతురాలి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి నివాళులు అర్పించి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యుల ను ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయజనతా పార్టీ సీనియర్ నాయకులు కునమళ్ళ పృథ్వీరాజ్,వనపర్తిమల్లయ్య ,జూలూరిమనీష్, శేఖర్,రాజమల్లు,రవి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు

# కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం

**● ఘనంగా సీపీఎం తొర్రూరు మండల 5వ మహాసభలు ● జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), నవంబర్ 03:** ప్రజల సొమ్మును దేశ సంపదను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో మండల 5వ మహాసభ వై వెంకటయ్య నగర్, పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మ ల ప్రాంగణంలో బొల్లం మమత, మర్క సాంబయ్య, ఉమ్మగాని యాకయ్య, అధ్యక్ష వర్గంగా జరిగిన 5వ మండల మహాసభలో సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనవంతులకు, పెట్టుబడిదారులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ... పేదల పొట్టలు కొడుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ శక్తులు అధికారంలో ఉండటం వలన ఇతర మతాలపై, మైనార్టీలపై రోజు రోజుకు దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని వారు విమర్శించారు. పెట్టుబడి దారి అనుకూల ఆర్థిక విధానాలను అమలుపరుస్తూ బిజెపి దేశాన్ని అదోగతి పాలు చేస్తుందని, వారు ఆవేదన వ్యక్తం మోడీ పాలెం పేదల పొట్ట కొట్టి, కార్పొరేట్లకు బొజ్జలు తప్ప పేదల కోసం కాదని వారు అన్నారు. పేదలు నిత్యవసర సరుకుల దారులను అమాంతం పెంచి, అదానికి మాత్రం రుణాలు మాఫీ చేసి వాళ్ళ మెప్పు పొందరని అన్నారు. దేశంలో ప్రజా సమస్యలన్నీ గాలికి వదిలి, ప్రజల్లో చర్చ లేకుండా జమిలి ఎన్నికలు తీసుకువచ్చి ప్రజలను చేసి గందరగోళం చేసి ఓట్లలో భాగమైన వారు అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ..హామీలు అమలు పరచకుండా వాటి నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి 'హైడ్రా' లాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు పరచకుంటే సీపీఎం ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు, ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా అమరజీవి కామ్రేడ్ పెరమాండ్ల జగన్నాథం స్తూపం దగ్గర పార్టీ సీనియర్ నాయకులు సాయిమల్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, గుణగంటి మోహన్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్, డోనక దర్గయ్య, సోమిరెడ్డి, బంధు నారాయణ, తిలక్ బాబు, నక్క సైదులు, బోర స్వామి, జమ్మల శ్రీను, కొమ్మనబోయిన యాకయ్య, వెంకట్ రెడ్డి, మార్క సుధాకర్, పెరమండ్ల మధుబాబు, నజీర్, జితేందర్ రెడ్డి, తాళ్ళ వెంకటేశ్వర్లు, అఫ్జల్ బీ, మనమ్మ, సరోజన, ఎల్లమ్మ, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు లాలు నాయక్‌కు

# ఘనంగా ప్రధమ వర్ధంతి సంస్మరణ సభ.....

**● మడిపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానం...**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)నవంబర్ 3:** మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాంకాల శ్రీనివాస్ అధ్యక్షతన బానోత్ లాలూ నాయక్ ప్రధమ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మడిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సామల రాజు పాల్గొని మాట్లాడుతూ..లాలూ నాయక్ బిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు వారి మరణం పార్టీకి తీరని లోటు అని వారు చేసిన సేవలు పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుందని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. మంకాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. లాలూ నాయక్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో మడిపల్లి గ్రామానికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కెసిఆర్ నడిచిన బాటలో ప్రయాణించి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచాడని వారి సేవలను ఈ ప్రాంత ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నేత భానోత్ రాజ్ కుమార్ మాట్లాడుతూ లాలూ నాయక్ ఈ తరం యువకులకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు వారి భార్య బానోత్ సాలమ్మ, వారి కుమారులైన బానోత్ సోమేశ్, బానోత్ నరేందర్, లను శాలువాతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకన్న, యాకమ్మ, రామన్న, రమేష్, బాలాజీ, వీరన్న ,నాగేందర్, సంధ్య, చిలకమ్మ, బుజ్జి ,బోడమ్మ, కిషన్ ,విజయ్, మురళి, సాయికుమార్, వినోద్, చందు, అనిల్ ,రవి తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

---

# నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం సురక్షితం

**● బిజెపి పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ నాగపురి రాజమౌళి గౌడ్**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, నవంబర్ 3:** ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగపురి రాజమౌళి గౌడ్ తెలిపారు. ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన క్రియాశీల సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు పాలకుర్తి నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ నాగపురి రాజమౌళి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు అనునిత్యం పేదల సంక్షేమం కోసం క్రృషి చేస్తున్నారు అని, వికసిత భారత్ లక్ష్యం గా మోడీ గారి సుపరిపాలన కొనసాగుతోంది అని, మోడీ గారి నాయకత్వంపై విశ్వాసంతో ప్రజలంతా మద్దతు పలికి మూడోసారి ప్రధానిగా గెలిపించారని తెలిపారు. తెలంగాణ లో కూడా బీజేపీ పట్ల సానుకూల వాతావరణం నెలకొంది ఎనిమిది మంది ఎంపీలు, ఎమ్మెల్యే లను గెలిపించి ఆశీర్వాదించారని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది అని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు, గ్యారంటీలు ఇచ్చి మోసపూరితంగా అధికారంలోకి వచ్చింది అని, ఇటీవలి పలు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు తిరస్కరించారని, సాక్షాత్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఉచిత హామీలను,గ్యారెంటీ లను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్,కాగు నవీన్,రాయపురం రాజకుమార్,గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి,కొండ యాకన్న, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, భాస్కర్ నాయక్, నిమ్మల సంపత్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

---

# నెక్కొండ మండల ప్రెస్ క్లబ్ తరపున జన్మదిన శుభాకాంక్షలు

**తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మా తోటి జర్నలిస్టు సీనియర్ పాత్రికేయులకు జన్మదిన శుభాకాంక్షలు. నెక్కొండ "ప్రెస్ క్లబ్" గౌరవ అధ్యక్షులు గిరగాని శ్రీనివాస్ కి జన్మదిన సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సీనియర్ పాత్రికేయులు మృదుస్వభావి మంచి మనసు గలవాడు,కల్మష అంటూ తెలియని వ్యక్తి చిన్న, పెద్ద తేడా లేకుండా చిరునవ్వులతో



అందరిని పలకరించే చిరు మోహము గలవాడు నిజాన్ని నిర్భయంగా రాస్తూ అందరి మన్నలను పొందుతున్న మహోన్నతుడు గిరగాని శ్రీనన్నకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు ప్రెస్ క్లబ్ సభ్యులు తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం కొయ్యడ సుధాకర్.

---

## నూతన గృహప్రవేశానికి హాజరైన పిఎసిఎస్ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 3:** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రానికి చెందినటువంటి బీ ఆర్ ఎస్ మహిళా నాయకురాలు మహమ్మద్ కైరున్ పాష, నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ షేక్ అబ్దుల్ నబీ, నెక్కొండ మండల బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, గురుకులాల రాష్ట్ర సలహాదారులు గడ్డం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వానకాలం పండించే పంటకు మద్దతు ధరతో పాటు కింటాకు 500 బోనస్ చెల్లించాలి

**- బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, నవంబర్ 03:** ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం అమ్మగా.. ఆ డబ్బులు ఖాతాలో పడినప్పుడే రైతన్న ఇంట అసలైన పండుగ అని బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. ప్రభుత్వంకు రైతుల పైన ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతుందని అన్నారు. ఒకవైపు రుణమాఫీ కాక,రైతు భరోసా డబ్బులు రాక ఇబ్బంది పడుతున్న సందర్భాన్ని చూస్తున్నాం .కాబట్టి సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి క్వింటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి అని,వర్షం కాలం రైతు భరోసా ఇవ్వను అని చెప్పి పలుమార్లు వాయిదా వేసుకుంటూ వచ్చిన ప్రభుత్వం మరియు ఈ నెల ఆఖరి వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి మాట నిలబెట్టుకోవాలని లేకపోతే రైతులు రోడ్లు ఎక్కే పరిస్థితి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు రైతులకు అన్ని వెళ్లాలా అండగా ఉంటుందీ.

## కరెంటు లైన్ ఇన్స్పెక్టర్ గడ్డి కొప్పుల రాములు గారి మనవరాలు ఉయ్యాల ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 3:** కరెంట్ డిపార్ట్మెంట్ లైన్ ఇన్స్పెక్టర్ గడ్డికొప్పుల రాములు గారి మనుమ రాలు ఉయ్యాల ఫంక్షన్‌కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ వారితో మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ గారు, మాజీ సర్పంచ్ గడ్డీకొప్పుల రాజు , ఎస్ సి సెల్ నాయకులు గడ్డీకొప్పుల ఆనంద రావు, పార్టీ నాయకులు గడ్డీకొప్పుల వినోదరావు, ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగులు గడ్డీకొప్పుల కిరణ్, పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు దారి చూపాలని ఎమ్మెల్యేకు వినతి

**తొలి అక్షరం/రామడుగు, నవంబర్ 3:** రామడుగు మండలంలోని గోపాలరావుపేట బేడ బుడగ జంగం ( ఎస్సీ) కులానికి చెందిన స్మశాన వాటికకు త్రోవ విషయంలో ప్రతిసారి ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంటి వద్దకు భారీగా కులస్తులు తరలివచ్చి తమ గోడును విన్నవించుకున్నారు. కొద్ది సంవత్సరాల నుండి స్మశాన వాటికలో తమకుల ఆచారం ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నారని కానీ ఇప్పుడు ఇతర కులస్తులు మీకు వెళ్లడానికి త్రోవ లేదు అని ప్రతిసారి దాన సంస్కారాలకు అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికకు వెళ్లడానికి శాశ్వత త్రోవ చూపాలని ఎమ్మెల్యేను కోరారు. కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు

**• పట్టించుకోని రెవెన్యూ,మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు • తిరుమలాయపాలెం మండలం,మహమ్మదాపురం ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలింపు • ఇది ప్రభుత్వ భూమి కాదంటూ నా సొంత భూమి అని మరో రైతు ఆవేదన • మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన ఓ ప్రముఖ రైస్ మిల్ వ్యాపారి సూత్రధారి • రెవెన్యూ అధికారుల పర్మిషన్ ఉందంటూ రైతులను, పరిసర ప్రాంత ప్రజలను బురిడీ కొట్టిస్తున్న అక్రమార్కుడు • మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేనా...?! • సెలవు రోజులలో జోరుగా మట్టి రవాణా • అక్రమంగా మట్టి తరలింపు పై ఏటువంటి పర్మిషన్స్ ఇవ్వలేదు మండల తహాసిల్దార్ • విచారణ చేసి చర్యలు తీసుకుంటాం**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 3:** ప్రభుత్వం మట్టి, ఇసుక రవాణాపై కఠిన నిబంధనలు విధించినా మట్టి మాఫియా మాత్రం విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్, టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సెలవు రోజులలో అక్రమార్కులు రెచ్చిపోతూ వందల సంఖ్యలో ట్రాక్టర్లతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో జెసిబి ల సహాయంతో మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన రైస్ మిల్లు వ్యాపారి తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో నాలా కన్వర్షన్ చేయకుండా వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని ప్రభుత్వ భూమి నుంచి సెలవు దినాలలో అధికారులు ఉండరనే ఉద్దేశ్యంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మట్టి అక్రమ తరలింపుపై అధికారులకు ప్రజలు, రైతులు చెప్పినా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. మహమదాపురం రెవిన్యూ పరిధిలోని సుబ్లేడ్ క్రాస్ రోడ్ సమీపాన ప్రభుత్వ భూమిలో శనివారం,ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిబి సహాయంతో ట్రాక్టర్లలో మట్టిని యథేచ్ఛగా తరలించారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు అది ప్రభుత్వం మీ కాదని తన సొంత భూమిని తనకు తెలియకుండా అతను తన సొంత భూమి నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నాడని వాపోయాడు.మట్టిని అక్రమంగా తరలిస్తునారని రెవెన్యూ అధికారులకు చరవాణి సహాయంతో విషయం తెలియజేసిన పట్టించుకోలేదని పలువురు తెలిపారు. కొందరు అధికారుల అండదండలతోనే ఇష్టానుసారంగా మట్టిని తోలుతున్నారని రైతు ఆరోపిస్తున్నాడు . ఈ విషయమై తహాశీల్దార్ పివి రామకృష్ణను మన భద్రాద్రి న్యూస్ పత్రిక ప్రజా ప్రతినిధి వివరణ కోరగా మట్టి తరలింపు విషయం తమ దృష్టికి రాలేదన్నారు. ప్రభుత్వ భూములలో మట్టిని తరలించరాదని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై పూర్తిగా విచారణ చేసి ప్రభుత్వ భూమిలో మట్టిని తరలిస్తున్న జెసిబిలను, ట్రాక్టర్లను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో 22,400 బిజెపి మెంబర్షిప్

**• సర్పంచ్ ఎన్నికల్లో యువకులకు అధిక ప్రాధాన్యత • ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలు జాప్యం పై భవిష్యత్తు కార్యాచరణ • నర్సంపేటలో అధికార పార్టీకి దీటుగా బిజెపి విస్తరించబోతుంది • గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**తొలిఅక్షరం/నర్సంపేట,నవంబర్ 3:** నియోజకవర్గంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ గోగులా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... మండల పార్టీ కమిటీలను పూర్తి చేసుకొని రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ, సూచించిన విధివిధానాల ప్రకారం గత పార్లమెంటు ఎలక్షన్లో సుమారుగా 25 వేలఓట్లను నర్సంపేట నియోజకవర్గ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఈసారి అందించడం జరిగింది.సందర్భంలో ఏ కార్యక్రమాన్నైనా నర్సంపేట నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు నాయకులు కౌన్సిలర్లు యువ నాయకులు మహిళా మోర్చా నాయకులు ఎంతో శ్రమించి భారతీయ జనతా పార్టీనినర్సంపేట లో ముందుకు తీసుకురావడం జరిగింది.భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నటు వంటి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ ఇచ్చిన టార్గెట్ కంటే 22,400మెంబర్షిప్ ని నర్సంపేట నియోజకవర్గం తరపున అందించడం జరిగింది దీనికి ప్రధాన కారణం భారతీయ జనతా పార్టీ చేస్తున్నటువంటి విధివిధానాల రూపకల్పననే అని తెలియజేశారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల హామీతో గద్దెనెక్కి పథకాన్ని అమలు చేయడంలో విఫలమయిందని దానిపై త్వరలో గ్రామ మండల స్థాయి నుంచి ప్రజల తరపున ప్రశ్నించ బోతున్నామని తెలియజేశారు.అదేవిధంగా ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ఎంతో గొప్పగా తీర్చిదిద్దుతున్న వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఈరోజు నర్సంపేట నియోజకవర్గం పరిధిలో గతంలో మెంబర్స్ 18 వందల స్థాయి నుండి నేడు 22,400 తో ఘననియంగా పెరిగి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి డివిజన్ స్థాయి వరకు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలియజేశారు అలాగే ప్రస్తుత అధికార పార్టీ నర్సంపేట అభివృద్ధికి మరియు రాష్ట్రంలోని పేద మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా భవిష్యత్తులో కార్యాచరణ ఉంటుందని అదేవిధం గా రాబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీల కు భారతీయ జనతా పార్టీ తరపున యువకులు ప్రాధాన్యతతో ఉండాలని పార్టీ పెద్దల నుండి అధిష్టానం నుండి ఆదేశాలు అందిందని భవిష్యత్తులో అధికార పార్టీకి ధీటుగా బిజెపి పార్టీ ప్రజల తరపున ఉండబోతుందని తెలియజేశారు.అలాగే బిజెపి పార్టీ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, పార్లమెంటు కో కన్వీనర్ రామచందర్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ గోల్యానాయక్, వివిధ మండలాలఅధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, మోర్చా ప్రధాన కార్యదర్శులు, మహిళా మోర్చా నాయకురాలు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణను బిఆర్‌యస్ వ్యతిరేకించడం సిగ్గు చేటు

**తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నుండి రాష్ట్రంలో చేపడుతున్న బీసీ కులగణను వ్యతిరేకించడం సిగ్గుమాలిన చర్య అని నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కోటా పెంచేందుకు బీసీ కులగలను చేపడుతుంటే హర్షించేది బోయి విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు.బీసీ లకు రిజర్వేషన్ లను పెంచడానికి బిఆర్ఎస్ పార్టీ అనుకూలమా వ్యతిరేకమా చెప్పాలని డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రమిస్తే అప్పుల కుప్పగా చేసిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై ఆకసస్సుతో ఉంది.అప్పుల మిత్తి కట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడుతుందన్నారు రాష్ట్రం రాకముందు చెప్పులు లేని బిఆర్ఎస్ నాయకులు కోట్లకు ఎలా పరిగెత్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమంగా సంపాదించక పోతే భయం ఎందుకని డిమాండ్ రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే రైతులు తీసుకున్న అప్పుకు మిత్తికి సరిపోలేదు అన్నారు.



అలాంటిది ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తే విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు గత పది సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వని నాయకులు ఈరోజు మాట్లాడడం సరికాదన్నారు. నెక్కొండ కు సివిల్ హాస్పిటల్ ను తీసుకురావాలని మాట్లాడే బిఆర్ఎస్ నాయకులు అధికారం ఉన్నప్పుడు గుడ్డి గుర్రానికి పండ్లు తోమరా అని విమర్శించారు నెక్కొండను ఎలా అభివృద్ధి చేయాలో మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి తెలుసని మీరు నెక్కొండకు ఏం చేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. నెక్కొండను మాజీ మంత్రి హరీష్ రావు దత్తత తీసుకొని ఏం చేశారో చెప్పాలని అ దత్తపుత్రుని డిమాండ్ చేస్తున్నామన్నారు మొన్నటి అసెంబ్లీ దొంగ హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మలేదని ప్రజలు గుణపాఠం చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు.ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ మండల కాంగ్రెస్ నాయకులు కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,జమ్ముల సోమయ్య, బొమ్మర బోయిన రమేష్, మాజీ వార్డ్ మెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు జంగిలి రాములు, ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, మల్లారెడ్డి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి

**తొలి అక్షరం/కమాన్ పూర్, నవంబర్ 3:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్వయంభు ఆలయంగా పేరొందిన ఆదివరాహ స్వామి పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం



పర్వంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ ఆదివరాహ స్వామి క్షేత్రానికి ప్రతి ఆదివారం భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇందులో కార్తీక మాసం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. ఈ కార్తీక మాసంలో ఆదివరాహ స్వామి క్షేత్రంలో ఇక ప్రతినిత్యం భక్తుల సందడితో కిట కిటలాడనుంది. అలాగే మండలంలోని ఇతర దేవాలయాల్లో కూడా కార్తీక మాసం లో భక్తజనుల సందడి నెలకొనుంది.

# మానుకోటకు ఆధ్యాత్మిక శోభ..

**- ఎమ్మెల్యే డా"భూక్యా మురళీ నాయక్..**





**తొలి అక్షరం/మహబూబాబాద్(నెల్లికుదురు) నవంబర్ 3:** మానుకోటకు ఆధ్యాత్మిక శోభ చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ లక్ష్మీ సేవా ట్రస్ట్ బిగ్ టీవీ అద్వర్యం లో నిర్వహించిన కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ కుటుంబ సమేతంగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శ్వేతార్క గణపతి పూజ తో పాటు బద్రేశ్వరుడి కళ్యాణం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డా "మురళి నాయక్ మాట్లాడుతూ ఈ దీపోత్సవం వలన మానుకోట కు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందనీ చెప్పవచ్చు.అనేక మంది మహిళమణులు ,ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మానుకోటలో దీపోత్సవం కార్యక్రమాల్లో పాల్గొని వేలాది దీపాలు వెలుగించడం తో దీపాల కాంతులతో ప్రజల్లో పాజిటివ్ ఎనర్జీ వస్తుందన్నారు. ఈ సందర్భంగా కార్తీక మాసం దైవత్వం కు మారుపేరు అని, ఈ మాసంలో ఉపవాసాలు, దానాలు, పూజలు చేయడంతో పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందనీ అన్నారు.ప్రతి ఒక్కరు దైవ మార్గం లో నడుచుకోవాలని ఈసందర్భంగా తెలియజేశారు. అనంతరం శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవా ట్రస్ట్ నిర్వాహకులు ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్,వారి సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ డా"ఉమా మురళి నాయక్ కి శాలువాలతో సన్మానం చేశారు.

# జిల్లాలో బిజెపి 50వేల సభ్యత్వాలు పూర్తి: క్యాతం వెంకటరమణ

**తొలి అక్షరం/గోదావరిఖని: నవంబర్3:** భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లాలో 50వేల సభ్యత్వాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందని ఆదివారం జిల్లా పార్టీ ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి క్యాతం వెంకటరమణ తెలిపారు. సాధారణ సభ్యత్వం గడువు ముగియనుండడంతో 100 మందిని సాధారణ సభ్యులుగా పార్టీలో చేర్పించిన నాయకులు క్రియాశీల సభ్యత్వం కోరకు మిట్టపల్లి సతీష్, తోట కుమారస్వామి, సిలివేరి అంజి, చిరంజీవి, మంద శ్రీనివాస్, పల్లికొండ నర్సింగ్, గోశిక రమేష్ తదితరులు దరఖాస్తులను వెంకటరమణ కు అందజేశారు.

# నేడు వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**తొలి అక్షరం/కమాన్ పూర్, నవంబర్ 3:** కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, గుండారం, రాజాపూర్, ముల్కలపల్లి, సిద్దిపల్లె, పేరపల్లి గ్రామాల్లో సెర్ఫ్ ఆధ్వర్యంలో సోమవారం దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఏపీఎం శైలజా శాంతి తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి దాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. మధ్య దళారులకు తక్కువ ధరకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హన్మకొండ: నవంబర్ 3:** ఆదివారం రోజున హన్మకొండ సత్యసాయి గార్డెన్స్‌లో స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐటీ,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్,పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మానకొండూర్ మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 03:** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అక్టోబర్ 3 నా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో గల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఝాన్సీ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఝాన్సీ రెడ్డి ని పరామర్శించేందుకు బంజారాహిల్స్ లో గల తన స్వగృహానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ని, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

**● సకల ఉద్యోగుల వనసమారాధన రాష్ట్ర మంత్రులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ● ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు ● రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**




**తొలి అక్షరం/ఖమ్మం, నవంబర్ 3:** ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యా యులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ. ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏ లను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు.రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు.గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు.ఉద్యోగుల కష్టాన్ని, త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. 40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని, రోడ్డు వేసిన, నీటిపారుదల పనులు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# మేదరుల సమస్యలు పరిష్కరించాలి

**● బిసి కమిషన్‌ను కోరిన ప్రతాపగిరి శ్రీనివాసు**

**● తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



**తొలి అక్షరం/హనుమకొండ,నవంబర్ 3:** తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల థామశాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణ కార్యక్రమంలో పాల్గొని 1. మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్ కు పాలకవర్గం ఏర్పాటు చేయాలి.2) మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్ కు ప్రస్తుతం కేటాయించిన 50 కోట్ల కు అదనంగా మరో 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలి.3) అన్ని రంగాలలో వెనక బడ్డ మెదరి జాతి కి ఎస్టీ రిజర్వేషన్ కల్పనకై అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి సిఫారసు చేయాలి.4) సొంత ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి.5) ఆర్థిక అభివృద్ధికై ఉపాధి కొరకు నిరుద్యోగ యువతకు, పేదవారికి రూ.15 లక్షలు ఆర్థిక సహాయం అందించాలి. 7) వెదురు సొసైటీలోని ప్రతి సభ్యునికి సంవత్సరానికి 2 వేలు వెదుర్లు జి వో నెంబర్ 326 ప్రకారం ఇవ్వాలి.8) వెదురు సబ్సిడీ పై ప్రస్తుతము ఇస్తున్న వెదురు ధరలను సగానికి తగ్గించాలి.9) జిల్లా, కేంద్రాలలో సంఘ భవనం/ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు, నిర్మాణానికి తగిన నిధులు ఇవ్వాలి.10) స్థానిక సంస్థల ఎన్నికల్లో,ఏ బి సి డి వర్గీకరణ చేసి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి11) చట్టసభల్లో ప్రవేశానికి అవకాశం ఉన్న ఏదేని ఒక దానిలో నామినేటెడ్ పద్ధతిన అవకాశం కల్పించాలి.12) ప్రభుత్వం నామినేటెడ్ చేసే ఏదేని ఒక కార్పొరేషన్ కు చైర్మన్ పదవి అవకాశాన్ని కల్పించాలి.13) విద్యాభివృద్ధికై ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ప్రత్యేక రిజర్వేషన్ తో పాటు ఎలాంటి రుసుములు లేకుండా ప్రవేశం కల్పించాలి.14) రాష్ట్ర రాజధాని హెచ్ఎండిఏ పరిధిలో హౌసింగ్ సొసైటీ ఏర్పాటుకు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలి.15) ప్రభుత్వ ఉద్యోగాలకై నిర్వహించే పోటీ పరీక్షల్లో సడలింపు నివ్వాలి.16) హైదరాబాదు ఉప్పల్ భాగయత్ లో ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి కేటాయించిన 1 ఏకరం స్థలంలో భవన నిర్మాణానికి తక్షణమే నిధులు విడుదల చేయాలి.17) కులాల వారిగా నిర్వహించే కులగణన సర్వేలో మా కుల సంపూర్ణ సర్వేకు మా సంఘానికి ప్రత్యేక అవకాశం కల్పించాలి.18) వెదురు వృత్తి జీవనాధారంగా జీవించే కుటుంబానికి ప్రతి నెల రూ. 6 వేలు పెన్షన్ ఇవ్వాలి. అని ప్రతాపగిరి శ్రీనివాస్ కోరడ మైనది.ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి మస్నా విజేందర్, జిల్లా ముఖ్య సలహాదారులు మస్న బిక్షపతి, మస్న కుమారస్వామి (సూరత్ ) వరంగల్ అర్బన్ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం న్యాయ సలహాదారులు దీకొండ సర్జుమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కోరుట్ల రమేష్, వేముల శ్రీనివాస్, దీకొండ రమేష్, చిలువేరు సురేందర్, ప్రతాపగిరి వెంకటరమణమూర్తి, నీలం అంజి, ఏకుల సంతోష్,చిలువేరు రఘు, కోరుట్ల రాజు, దీకొండ శివ ప్రతాపగిరి సాత్విక మహేంద్ర తదితరులు పాల్గొంన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి మేదరి కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కుల గణన తప్పకుండా జనాభా ప్రాతిపదికన ఆర్థిక,రాజకీయ, సామాజిక రంగాలలో మా వారికి తగు న్యాయం చేయాలని ప్రత్యేకంగా వినతిపత్రం ఇస్తూ కోరడం జరిగింది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున వేరు వేరుగా హనుమకొండ జిల్లా మేదర సంఘం కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలుపనైనది.

# నూతన ఎన్వి కన్వెన్షన్ హాల్ ప్రారంభం





**తొలి అక్షరం/హనుమకొండ, నవంబర్ 3 :** హనుమకొండ GMR బృందావన్ అపార్ట్మెంట్స్, వడ్డేపల్లి లో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నీలం సుహాస్ ఆధ్వర్యంలో నూతన ఎన్వి కన్వెన్షన్ హాల్ ప్రారంభించారు. సెంట్రల్ A/C, 10,000 స్క్వేర్ ఫీట్ ఏరియా, లగ్జరీ బాంకెట్ హాల్, విశాలమైన పార్కింగ్,1000 అతిధులకు అణువుగా, వివిధ శుభ కార్యాలకు వేదికగా ఎన్వి కన్వెన్షన్ హాల్ ఉంటుందని చైర్మన్ సుహాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, పట్టణ పుర ప్రముఖులు, ప్రముఖులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**తొలి అక్షరం/హనుమకొండ, నవంబర్ 3 :** హనుమకొండ జిల్లా మడికొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## చిన్నారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన మంత్రి కొండ సురేఖ



**తొలి అక్షరం/టేకుమట్ల, నవంబర్ 3:** జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన దంద్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి డికాంపెన్సటేడ్ లివర్ డిసీజ్ తో హైదరాబాద్ బంజారహిల్స్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆదివారం రాత్రి హాస్పిటల్ కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మహాలక్ష్మి ఆపరేషన్ కు సంబంధించిన వివరాలను హాస్పిటల్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి లివర్ ట్రాన్స్ ప్లాంట్ కు మొత్తంగా దాదాపు 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని హాస్పటల్ వైద్య బృందం తెలుపగా, తక్షణ ఆర్థిక సహాయం కింద తల్లిదండ్రులకు లక్ష రూ.లను మంత్రి కొండ సురేఖ అందజేశారు. మహా లక్ష్మి కుటుంబ సభ్యులకు మీకు అండగా నేనున్నానంటూ మనో ధైర్యాన్ని కల్పిస్తూ, భరోసా అందించినట్లు వారు తెలియజేశారు.

## చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి..

**తొలి అక్షరం/నిజామాబాద్,నవంబర్ 3:** నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆదివారం మోపాల్ మండలం మంచిప్పలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..హైదరాబాద్‌కు చెందిన కొందరు మంచిప్పలోని దర్గాకు వచ్చారు. దర్శనం అనంతరం వీరిలో ఇద్దరు యువకులు సరదగా స్థానిక పెద్ద చెరువులో దిగి నీట మునిగారు. స్థానికులు గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.